# మలంలో దాగిన రక్త పరీక్ష, పేగు లోపల కెమెరా పరీక్ష: పేగు క్యాన్సర్‌ను ముందే పట్టుకునే పరీక్షలు

Stool test (FIT) and colonoscopy: tests that catch bowel cancer early

| తెలుగు | ENGLISH |
| --- | --- |
| **మలంలో దాగిన రక్త పరీక్ష అంటే ఏమిటి?** | **What is the FIT stool test?** |
| మలంలో కంటికి కనిపించని రక్తాన్ని కనుక్కునే సులభమైన పరీక్ష. | A simple test for blood in the stool that the eye cannot see. |
| ఇంట్లోనే చిన్న సీసాలో ఒక్క నమూనా తీసుకోవచ్చు; ఆహార నియమాలు అక్కర్లేదు. | One sample taken at home in a small tube; no diet changes needed. |
| నలభై ఐదు, యాభై ఏళ్లు దాటినవారికి ఏడాదికి లేదా రెండేళ్లకు ఒకసారి ఉపయోగపడుతుంది. | Useful every 1–2 years from age 45–50. |
| నమూనాను ఇరవై నాలుగు గంటల్లోపు పరీక్షా కేంద్రానికి ఇవ్వండి; ఎండకు, వేడికి దూరంగా ఉంచండి. | Return the sample within 24 hours; keep it away from sun and heat. |
| రక్తం ఉన్నట్టు తేలితే తప్పకుండా పేగు లోపల కెమెరా పరీక్ష చేయించుకోవాలి — మల పరీక్షను మళ్లీ చేయించడం సరికాదు. | If positive, you must have a colonoscopy — repeating the stool test is not enough. |

| | |
| --- | --- |
| **పేగు లోపల కెమెరా పరీక్ష (కొలనోస్కోపీ) ఎలా చేస్తారు?** | **What happens at colonoscopy?** |
| ముందు రోజు తేలికపాటి ఆహారం తిని, వైద్యులు ఇచ్చిన ద్రావణం తాగి పేగు శుభ్రం చేసుకోవాలి. | The day before: light food, and drink the prescribed solution to clean the bowel. |
| మత్తు మందు ఇచ్చి, సన్నని కెమెరా గొట్టంతో పెద్దపేగు మొత్తం చూస్తారు; సాధారణంగా ఇరవై నుంచి నలభై నిమిషాలు పడుతుంది. | With sedation, a thin camera tube examines the whole large bowel; it takes 20–40 minutes. |
| పేగులో చిన్న కండలు కనిపిస్తే అప్పుడే తీసివేస్తారు; శరీరంపై కోత ఉండదు. | Polyps are removed at the same time; there is no cut on the body. |
| అదే రోజు ఇంటికి వెళ్లవచ్చు. తీవ్రమైన కడుపు నొప్పి, ఎక్కువ రక్తం లేదా జ్వరం వస్తే వెంటనే ఆసుపత్రికి రండి. | You go home the same day. Come back at once for severe pain, heavy bleeding or fever. |

| ఈ పరీక్ష ఎవరికి అవసరం? | Who needs colonoscopy? |
|---|---|
| మల పరీక్షలో రక్తం ఉన్నట్టు తేలినవారు | Anyone with a positive stool test |
| మలంలో రక్తం, మల అలవాటు మారడం, లేదా రక్తం తక్కువ ఉన్నవారు | Anyone with blood in the stool, a change in bowel habit, or anaemia |
| ఇంట్లో ఎవరికైనా పేగు క్యాన్సర్ ఉన్నవారు — నలభై ఏళ్ల నుంచి | People with bowel cancer in a close relative — from age 40 |
| గతంలో పేగులో కండలు లేదా పేగు క్యాన్సర్‌కు వైద్యం తీసుకున్నవారు — వైద్యులు చెప్పిన సమయానికి | People treated for polyps or bowel cancer — at the interval your doctor sets |

**సారాంశం:** మలంలో దాగిన రక్త పరీక్ష ఇంట్లోనే చేసుకోగలిగే సులభమైన పరీక్ష. రక్తం ఉన్నట్టు తేలితే పేగు లోపల కెమెరా పరీక్ష తప్పనిసరి; అది క్యాన్సర్‌గా మారకముందే కండలను తీసేయగలదు.

**In short:** FIT is a simple home stool test for hidden blood, useful every 1–2 years from 45–50. A positive FIT needs a colonoscopy, which can also remove polyps before they become cancer. Close relatives of patients start colonoscopy at 40.

**డాక్టర్ హరిత చిరమన** · Dr. Haritha Chiramana, MD, DM
C.R. Reddy Cancer Center, C.R. Reddy Superspeciality Hospital, Leela Mahal Road, Nellore · 0861 232 5344 · WhatsApp +91 79896 42272

ఈ కరపత్రం సాధారణ అవగాహన కోసం మాత్రమే; మీ వైద్యుల సలహాకు బదులు కాదు.
For general awareness only; it does not replace your doctor’s advice.

drharitha.co.in/handouts/colonoscopy-and-fit-test-telugu